2024 (1) THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

శ్రీ పి. సామ్ కోషి న్యాయమూర్తి
మరియు
శ్రీ లక్ష్మీ నారాయణ అలిషెట్టి న్యాయమూర్తి

రిట్ పిటిషన్ నెం.25784/2022
తీర్పు తేదీ: 25.01.2024

M/s. శ్రావణి డెంటల్ హాస్పిటల్,
ప్రాతినిధ్యం వహిస్తున్న వారు డా. కార్తీక్ రెడ్డి (దంత వైద్యుడు)
వర్సెస్
జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్
రిజిస్ట్రార్ చే ప్రాతినిధ్యం, మరియు ఇతరులు

ఉదహరించిన కేసులు:

1. 2022 Live Law (SC) 481
2. (2001) 8 SCC 97
3. (2022) 4 SCC 181

పిటిషనరు తరపు న్యాయవాధి : శ్రీ. ఎన్. నవీన్ కుమార్
2వ ప్రతివాధి తరపు న్యాయవాధి: M/s. అనిత తంగెళ్ళమూడి (స్వయంగా)

**ఉత్తర్వు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ , హైదరాబాద్ (సంక్షిప్తంగా 'రాష్ట్ర కమిషన్') మొదటి అప్పీల్ No.126/2012 లో ఇచ్చిన పరిహారాన్ని NCRDC సమర్థిస్తూ ,

వడ్డీ రేటును సంవత్సరానికి 9 శాతం నుండి 6 శాతానికి తగ్గిస్తూ , పునర్విమర్శ పిటిషన్ No.2736/2012 లో న్యూఢిల్లీలోని ప్రతివాది No.1 – జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (సంక్షిప్తంగా, 'జాతీయ కమిషన్') ఆమోదించిన 08.03.2022 నాటి ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేయబడింది.

2. పిటిషనర్ (శ్రావణి డెంటల్ హాస్పిటల్) తరపు న్యాయవాది శ్రీ ఎన్. నవీన్ కుమార్ మరియు ప్రతివాది నెం. 2–పార్టీ–ఇన్–పర్సన్ శ్రీమతి టి. అనిత ల వాదనలు వినిపించారు.

3. సౌలభ్యం కోసం జిల్లా ఫోరం ముందు పార్టీల యొక్క వివరం ఏ విధంగా చూపినారో ఆదే వివరంలో చూపబడినారు.

4. కేసు వాస్తవాలు, క్లుప్తంగా, తేదీ 26.07.2008 లో, ప్రతివాది నెం. 2 యొక్క ఎగువ ఎడమ వైపు దవడలో ఆమె నమలడం లో దంతాల మధ్య ఖాళీ గురించి మరియు పిటిషనర్ /ప్రత్యర్థి పక్షాన్ని సంప్రదించారు, దాని కారణంగా, నమలడంలో ఇబ్బంది అలాగే దంతాలలో తేలికపాటి నొప్పి ఉంది అని తెలిపినారు. ప్రత్యర్థి పక్షంలో ఉన్న డాక్టర్ కార్తీక్ రెడ్డి, సమస్యాత్మక దంతాలకు చికిత్స ఇవ్వడానికి బదులుగా, మూడు దంతాలకు రూట్ కెనాల్ చికిత్స చేయించుకోవాలని ఆమెను ఒప్పించారు. దాని ప్రకారం అవసరం లేకపోయినప్పటికి సదరు డాక్టర్ మూడు ఎగువ దంతాలకు రూట్ కెనాల్ చికిత్సను నిర్వహించారు.

5. డాక్టర్ గారు 13.08.2008న సాన(గ్రైండ్) పెట్టబడిన దంతాలపై 60 రోజుల పాటు ఉంచడానికి ప్లాస్టిక్ తొడుగు(క్యాప్)లు ఇచ్చారని , అందువలన, ఆమె మాట్లాడేటప్పుడు మరియు దంతాలను బ్రష్ చేసేటప్పుడు ఇబ్బందిని ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 04.09.2008 తేదీన , ఫిర్యాదుదారుడు రెండు ఎగువ దంతాలకు కనీసం రెండు క్రౌన్స్ మరియు దిగువ దంతానికి ఒక క్రౌన్ సమకూర్చాలని వైద్యుడిని అభ్యర్థించారు. 25.09.2008న డాక్టర్ ఆమె దంతాలను నమూనాతో తీసుకెళ్లి పరీక్షించి , మెటల్ సిరామిక్ క్రౌన్ ను అమర్చినారు . అయితే , మాట్లాడేటప్పుడు, బ్రష్ చేస్తున్నప్పుడు క్రౌన్స్ రాలిపోవడం ప్రారంభమయ్యాయి. ప్రత్యర్థి డాక్టర్ గారి నిర్లక్ష్యపు దంత చికిత్సతో విసిగిపోయిన ఫిర్యాదుదారుడు CCNo.595/2009 ద్వారా రూ.20 ,00,000/– నష్టపరిహారం కోరుతూహైదరాబాద్ లోని జిల్లా ఫోరం– II ముందు ఫిర్యాదు దాఖలు చేశాడు.

6. ఫిర్యాదుదారు చేసిన ఆరోపణలు ఖండిస్తూ, ప్రత్యర్థి పక్షం కౌంటర్ దాఖలు చేసింది. ఎగువ ఎడమ ప్రాంతంలో తీవ్రంగా క్షీణించిన దంతాలను శస్త్రచికిత్స ద్వారా తొలగించడానికి ఫిర్యాదుదారు

10.11.2007 లో ప్రత్యర్థి పక్షాన్ని సంప్రదించారని పేర్కొన్నారు. 19.07.2008 న, ఫిర్యాదుదారుడు మళ్ళీ నొప్పి గురించి ఫిర్యాదు చేస్తూ ప్రత్యర్థి పక్షాన్ని సంప్రదించాడు అని , కానీ వయస్సు మరియు సంక్లిష్టమైన దంతాల కదలికల కారణంగా, ఆర్థోడోంటిక్ చికిత్స సాధ్యం కాదని ప్రత్యర్థి పక్షం చెప్పింది. అందువల్ల , రూట్ కెనాల్ ట్రీట్మెంట్ మరియు క్రౌన్స్ స్థిరీకరణ కోసం ఫిర్యాదుదారునికి సలహా ఇవ్వబడింది. దాని ప్రకారం , రూట్ కెనాల్ ట్రీట్మెంట్ను సమర్థుడైన ఎండోడాంటిస్ట్ చేశారని , ఫిర్యాదుదారుడు ప్రత్యర్థి పక్షం యొక్క క్లినిక్ వెలుపల వేరొకరి నుండి చికిత్స పొంది, ప్రత్యర్థి పక్షం నుండి డబ్బు డిమాండ్ చేయడానికి, పోస్ట్ కోర్ టెక్నిక్ ద్వారా వాటిని పునరుద్ధరించగలిగే స్థాయికి దంతాలను తెలివిగా గ్రైండ్ చేసి ఉండవచ్చని కూడా పేర్కొన్నారు. ఇంకా ప్రత్యర్థి పక్షం వైపు నుండి ఎటువంటి నిర్లక్ష్యం జరగలేదని పేర్కొనబడింది మరియు వినియోగదారుల ఫిర్యాదును కొట్టివేయాలని ప్రార్థించారు.

7. ఫిర్యాదుదారు తరపున, Exs.A.1 నుండి A.21 వరకు సాక్ష్యాధారాలు గుర్తించబడ్డాయి మరియు వ్యతిరేక పక్షం తరపున, Exs.B.1 నుండి B. 8 వరకు గుర్తించబడ్డాయి.

8. జిల్లా ఫోరం, రెండు పక్షాల వాదనలు విన్న తరువాత మరియు రికార్డులో అందుబాటులో ఉన్న మొత్తం విషయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, ఫిర్యాదుదారుడు తేదీ 30.12.2011 నాటి ఉత్తర్వు ద్వారా ఈ కేసులో వైద్య నిర్లక్ష్యం నిర్ధారించబడలేదని పేర్కొంటూ నాటి C.C.No.595/ 2009 ను తోసిపుచ్చింది.

9. తేదీ 31.12.2011 నాటి ఉత్తర్వుతో వ్యధితుడైన ఫిర్యాదుదారుడు మొదటి అప్పీల్ No.126/2012 ద్వారా రాష్ట్ర కమిషన్ ముందు అప్పీల్ ను దాఖలు చేశారు. రాష్ట్ర కమిషన్, మొత్తం సాక్ష్యాధారాలను పునఃపరిశీలించి, రికార్డులో ఉన్న అంశాలను పరిశీలించి, తేదీ 04.06.2012 నాటి ఉత్తర్వు ద్వారా ఫిర్యాదుదారుకు రూ.5 ,00,000 నష్టపరిహారం, మరియు అందుపై ఫిర్యాదు చేసిన తేదీ 13.06.2009 నుండి నష్టపరిహారం అందేవరకు చెల్లించాలని , మరియు దావా వ్యయానికి రూ.10,000 చెల్లించాలని అప్పీలు ను అనుమతించింది.

10. రాష్ట్ర కమిషన్ గారి తేదీ 04.06.2012 నాటి ఉత్తర్వుతో వ్యధితుడైన ప్రత్యర్థి పక్షం జాతీయ కమిషన్ ముందు పునర్విమర్శ పిటిషన్ No.2736/2012 ద్వారా పునర్విమర్శను దాఖలు చేసింది. జాతీయ కమిషన్, రెండు వైపులా వాదనలు విన్న తరువాత మరియు రికార్డులో అందుబాటులో ఉన్న మొత్తం విషయాలను పరిశీలించిన తరువాత, వైద్య నిర్లక్ష్యం మరియు సేవలలో లోపం అలాగే ప్రత్యర్థి పక్షం వైపు నుండి అనైతిక ఆచరణ ఉందని మరియు దంత చికిత్స తర్వాత, ఫిర్యాదుదారు ముఖ

వైకల్యానికి గురయ్యారని నిర్ధారణకు వచ్చింది, తదనుగుణంగా రాష్ట్ర కమిషన్ ఇచ్చిన పరిహారాన్ని సమర్థిస్తూ, 08.03.2022 జాతీయ వివాదాస్పద ఉత్తర్వు ద్వారా పునర్విమర్శ పిటిషన్ను తోసిపుచ్చింది. అయితే , రాష్ట్ర కమిషన్ ఇచ్చే వడ్డీ రేటు ఎక్కువగా ఉన్నందున, జాతీయ కమిషన్ ఫిర్యాదు దాఖలు చేసిన తేదీ నుండి దానిని సంవత్సరానికి 6 శాతానికి తగ్గించింది. అందువలన , ఈ రిట్ పిటిషను దాఖలు చేయబడింది.

11. సహజ నిర్వహణ ప్రక్రియ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం, శస్త్రచికిత్స ప్రారంభించే ముందు ఫోటోలు తీసినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. చికిత్స చేయించుకునే దంతాలు ముఖ్యమైనవి కావు అనే వాస్తవంతో సహా చికిత్స యొక్క ప్రభావాల గురించి 2వ ప్రతివాదికి మొత్తం సమాచారం ఇవ్వబడింది మరియు ఆమె సమ్మతి కూడా పొందబడింది. మొదట ముగ్గురు నిపుణులైన వైద్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు, ఈ కమిటీలోని ముగ్గురు నిపుణులైన వైద్యులలో ఇద్దరు నిపుణులైన వైద్యులు ప్రతివాదికి చికిత్స చేయడంలో పిటిషనర్ వైపు నుండి ఎటువంటి నిర్లక్ష్యం జరగలేదని అభిప్రాయం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అయితే మూడో నిపుణుడైన వైద్యుడు , రూట్ కెనాల్ చికిత్స అవసరం లేదని , పిటిషనర్ సమర్పించిన పత్రాలను పరిశీలించకుండా పిటిషనర్ వైపు నుంచి వైద్యపరమైన నిర్లక్ష్యం ఉందని, ప్రతివాది నెం.2 తన ముందు చేసిన వాంగ్మూలం ఆధారంగా తన అభిప్రాయాన్ని తెలియజేసి, ప్రతికూల నివేదిక ఇచ్చారు.

12. పిటిషనర్ చేసిన అభ్యర్థన ఆధారంగా, హైదరాబాద్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నలుగురు వైద్యులతో కూడిన మరో కమిటీని ఏర్పాటు చేశారని, మునుపటి కమిటీ నివేదికను, ఇతర విషయాలను పరిశీలించిన తరువాత, చికిత్స చేసిన వైద్యుడి వైపు నుండి ఎటువంటి నిర్లక్ష్యం జరగలేదని పేర్కొంటూ కమిటీ ఒక నివేదికను జారీ చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. అయితే , రికార్డులో అందుబాటులో ఉన్న విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా , ఇంకా Ex.A.7 అనగా మూడవ వైద్య నిపుణుడు ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర కమిషన్ తప్పుగా ప్రతివాది నెం.2కి రూ. 5 ,00,000/-లు పరిహారాన్ని అవార్డు చేసింది. పిటిషనర్ సమర్పించిన పత్రాలను జాతీయ కమిషన్ కూడా పరిగణనలోకి తీసుకోలేదు మరియు రాష్ట్ర కమిషన్ తప్పుగా జారీ చేసిన ఉత్తర్వులను సమర్థించింది. అందువల్ల, ఆక్షేపిత ఉత్తర్వును కొట్టివేయాలని ప్రార్థించారు.

13. మరోవైపు, పిటిషనర్ ఆసుపత్రి దంతవైద్యుడు డాక్టర్ కార్తీక్ రెడ్డి ప్రోస్థోడాంటిక్లో నైపుణ్యం కలిగిన నిపుణుడు కాదని, కానీ అతను ప్రోస్థోడాంటిక్ చికిత్స చేసి, ఆమె అనుమతి లేకుండా ఆమె ఐదు అవయవాలను (దంతాలు) వికృతీకరించాడని రెండవ ప్రతివాది పార్టీ-ఇన్-పర్సన్ వాదించారు .

అన్ని ఆధారాలను నాశనం చేసి, సాక్ష్యము సృష్టించి, కల్పించి, తారుమారు చేశారని కూడా ఆమె పేర్కొంది. విజయవాడలోని ప్రభుత్వ దంత కళాశాల మరియు ఆసుపత్రి నుండి పిటిషనర్ పొందిన నివేదిక నమ్మదగినది కాదని, ఎందుకంటే ఆ నివేదిక ఆమెను శారీరకంగా పరీక్షించకుండా జారీ చేయబడిందని పార్టీ-ఇన్-పర్సన్ పేర్కొంది. ఆమె దంతాలు అవసరానికి మించి అతిగా నష్ట పరచబడ్డాయని, అందువల్ల, క్రౌన్స్ సరిగ్గా అమర్చడం కుదరలేదని పార్టీ-ఇన్-పర్సన్ పేర్కొంది. అందువల్ల, ఈ రిట్ పిటిషన్ను కొట్టివేయాలని అభ్యర్థించారు.

14. 2వ ప్రతివాదిని పరిశీలించి నివేదిక సమర్పించడానికి డా. హరిప్రసాద్ రావు ప్రొఫెసర్ మరియు ఆర్థోడాంటిక్స్ విభాగం అధిపతి, డా. సర్జీవ్ సింగ్ యాదవ్ Asst. ప్రొఫెసర్, కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ విభాగం, డా. అన్నపూర్ణ ప్రొఫెసర్ మరియు ప్రోస్థోడాంటిక్స్ విభాగం అధిపతి తో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు రికార్డును పరిశీలిస్తే తెలుస్తుంది. ఇద్దరు నిపుణులు అంటే., డాక్టర్ జి. హరిప్రసాద్ రావు, డాక్టర్ సర్జీవ్ సింగ్ యాదవ్ ఫిర్యాదుదారుని పరీక్షించి, ఎటువంటి వైద్య నిర్లక్ష్యం జరగలేదని, రూట్ కెనాల్ చికిత్స సంతృప్తికరంగా జరిగిందని అభిప్రాయపడ్డారు. అయితే, మూడవ నిపుణుడు అంటే., Dr.P.D. అన్నపూర్ణ చికిత్సకు ముందు ఎక్స్-రే OPG సాధరణంగా ఉన్నపుడు రూట్ కెనాల్ ట్రీట్మెంట్ అవసరం లేదని, అందువల్ల వైద్య నిర్లక్ష్యం ఉందని అభిప్రాయపడ్డారు.

15. హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య విద్య డైరెక్టర్ జారీ చేసిన తుది నివేదిక ప్రకారం, రూట్ కెనాల్ ట్రీట్మెంట్ మూడు ఎగువ దంతాలకు (Nos.21,22 మరియు 23) మరియు ఒక దిగువ దంతానికి (No.41) చేయబడిందని కూడా రికార్డు ఆధారముగా తెలుస్తున్నది. తయారు చేసిన క్రౌన్స్ లు లోహ సిరామిక్ తో తయారుచేయబడినవి , లోహ రహిత సిరామిక్ కాదు మరియు ఎగువ దంతాలలో నిలుపుదల సామర్థ్యం లేదు.

16. Dr.P.D. అన్నపూర్ణ ఇచ్చిన నివేదికను సూచించడం సముచితం, అందులో సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:

> "M/s. అనిత విషయంలో (పరీక్షలో ఉన్న ప్రస్తుత అభ్యర్థి); ఈ ఐదు ప్రాథమిక అంశాలను వైద్యుడు పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. మూడు దంతాలు అవసరానికి మించి నష్టపరచబడ్డాయి మరియు దంతాల నిర్మాణం పూర్తిగా దెబ్బతింది. సహజ పద్ధతి ద్వారా ఈ దంతాలపై క్రౌన్స్ ను ఉంచలేనంత మేర మూడు దంతాలు వికృతీకరించబడ్డాయి (దంతాల నిర్మాణం యొక్క ఆ మొత్తాన్ని తొలగించకపోతే, సాధారణ క్రౌన్ తయారీ మంచి స్థిరత్వం-పట్టును నిర్వహించడం సాధ్యమై

ఉండేది). మూడు దంతాలు పోస్ట్ కోర్ క్రౌన్స్ అనే ప్రత్యేక సాంకేతికత ద్వారా మాత్రమే నిలుపుదల (పట్టును) ఇవ్వగలవు, ఇది సంప్రదాయ చికిత్స పద్ధతికి మించిన సాంకేతికత రోగుల బాధను తగ్గించే పక్రియను మెరుగుపరచడానికి, కానీ అది చేయబడలేదు. పైన పేర్కొన్న మూడు దంతాలకు ఎక్స్-రేల ప్రకారం ఎటువంటి రూట్ కెనాల్ ట్రీట్మెంట్ అవసరం లేదని ప్రొఫెసర్ అభిప్రాయం, ఎందుకంటే అపికల్ పాథాలజీ లేదు మరియు రూట్ కెనాల్ ట్రీట్మెంట్ లేకుండా కూడా వాటికి క్రౌన్స్ పెట్టబడతాయి .శ్రీమతి అనితా విషయంలో అంతగా అవసరంలేని రూట్ కెనాల్ చికిత్స ద్వారా దంతాలు (అవయవాలు) అనవసరంగా."

17. అందువల్ల, Dr.P.D. అన్నపూర్ణ ఇచ్చిన నివేదిక ప్రకారం, ప్రతివాది నెం. 2 కి రూట్ కెనాల్ ట్రీట్మెంట్ అవసరం లేదు. కానీ, ఇతర ఇద్దరు నిపుణులైన డాక్టర్ హెచ్. జి. హరి ప్రసాద్ రావు మరియు డాక్టర్ సర్జీవ్ సింగ్ యాదవ్ కనుగొన్న విషయాలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయి.

18. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్ , 1956 (ప్రొఫెషనల్ కండక్ట్ & ఎథిక్స్) రెగ్యులేషన్స్ 2002 లోని చాప్టర్ 7 ప్రకారం రూట్ కెనాల్ చికిత్సను ప్రారంభించడానికి ముందు పిటిషనర్ ప్రతివాది నెం.2 నుండి లిఖితపూర్వక సమ్మతిని పొందలేదు.

19. అందువల్ల , రికార్డులో ఉన్న విషయాల ను బట్టి పిటిషనర్ ప్రతివాది నెం.2కు ఎలాంటి అవసరం లేకుండా రూట్ కెనాల్ ట్రీట్ మెంట్ చేశారని , చట్టప్రకారం ఆమె సమ్మతి కూడా లేదని అది వైద్య నిర్లక్ష్యానికి సమానమని భావించాలి.

20. పిటిషనర్ దాఖలు చేసిన పునర్విమర్శ పిటిషన్ను కొట్టివేస్తూ జాతీయ కమిషన్ ఈ క్రింది పరిశీలనలు చేసింది:

"అప్పీల్లో, రాష్ట్ర కమిషన్ Dr.P.D అన్నపూర్ణ నిపుణుల అభిప్రాయంపై ఆధారపడింది మరియు ఓపీ యొక్క వైద్య నిర్లక్ష్యాన్ని పేర్కొంది. రాష్ట్ర కమిషన్ ఈ క్రింది విధంగా గమనించింది:

"రూట్ కెనాల్ చికిత్స చేసే ముందు ఎక్స్ రే తీయడం అనేది అవయవాల అంతర్గత నిర్మాణాన్ని తెలుసుకోవడానికి చాలా ముఖ్యం. రూట్ కెనాల్ చికిత్స చేసిన ప్రత్యర్థి పక్షం లేదా ఎండోడాంటిస్ట్ ఎటువంటి ప్రీ-ఆపరేషన్ ఎక్స్ రే తీసుకోలేదని తెలుస్తోంది. ఆపరేషన్కు

ముందు దంతాల ఎక్స్-రే తీసుకోవడంలో వైఫల్యం ఖచ్చితంగా ప్రత్యర్థి పక్షం యొక్క తీవ్రమైన నిర్లక్ష్యానికి సమానం." "ఫోటో ఆధారంగా ఆరోగ్యకరమైన దంతాలపై రూట్ కెనాల్ చికిత్స చేయవచ్చని చూపించడానికి ప్రత్యర్థి పక్షం ఎటువంటి ఆధారాలను చూపలేదు".

21. అందువల్ల, Dr.P.D అన్నపూర్ణ అభిప్రాయం ప్రకారం, ప్రీ -ట్రీట్మెంట్ ఎక్స్-రే OPG సాధారణమైనప్పుడు RCT అవసరం లేదు ప్రత్యర్థి పార్టీ ఆసుపత్రిలో నాలుగు కీలక దంతాలకు (No.21,22,23 మరియు 41) RCT చేయబడింది, అవి నిర్జీవంగా మారిపోయాయి.

22. డాక్టర్ జి. హరిప్రసాద్ రావు మరియు డాక్టర్ సర్జీవ్ సింగ్ యాదవ్ అనే ఇద్దరు నిపుణుల అభిప్రాయాలను ప్రస్తావిస్తూ, చికిత్స తర్వాత దంతాలు కీలకం కావనే సమాచార సమ్మతికి సంబంధించి రోగి మరియు వైద్యుడి మధ్య జరిగిన సంభాషణ గురించి వారికి తెలియదని జాతీయ కమిషన్ గమనించింది.

23. హైదరాబాద్లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య విద్య డైరెక్టర్ జారీ చేసిన తుది నివేదికను కూడా జాతీయ కమిషన్ పరిగణనలోకి తీసుకుంది, ఇందులో R.C.T. మూడు ఎగువ దంతాలకు (నెం.21, 22, 23) మరియు ఒక దిగువ దంతాని(No.41)కి చేయబడింది మరియు ఈ దంతాలకు పెట్టబడిన క్రౌన్స్ లోహ సిరామిక్ అని , లోహ రహిత సిరామిక్ కాదు అని పేర్కొనబడింది . ఎగువ దంతాలలో నిలుపుదల సామర్థ్యం లేదా పటుత్వం లేదు. పైన పేర్కొన్న అభిప్రాయం ఆధారంగా, సెక్షన్లు 338,430 మరియు 506 ఐపిసి కింద నేరాలకు 14.05.2010 తేదీ ఛార్జ్ షీట్ లో ఆరోపణ చేయబడింది.

24. జాతీయ కమిషన్ ఎట్టకేలకు Ex.A.7 మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వైద్య విద్యా సంచాలకులు జారీ చేసిన తుది నివేదికపై , మూడు అంశాలలో సేవలలో లోపం మరియు అన్యాయమైన పద్ధతులకు ప్రత్యర్థి పక్షం బాధ్యులని నిర్ధారించింది. ఫిర్యాదుదారు యువ మహిళ, ఆమె దంత చికిత్స సమయంలో M.Phil విద్యార్థి. మొదటగా, ఎగువ దంతాలలో క్రౌన్స్లలో పట్టు/నిలుపుదల సామర్థ్యం లేదు, అందువల్ల మాట్లాడేటప్పుడు, బ్రష్ చేసేటప్పుడు క్రౌన్స్ పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, ఇది ఖచ్చితంగా ఇబ్బందిని కలిగిస్తుంది. రెండవది, ప్రత్యర్థి పార్టీ వాగ్దానం చేసినట్లుగా మరియు బిల్లు చేసినట్లుగా క్రౌన్స్ లోహ రహిత సిరామిక్ కాదని, తెలిపారు కానీ అవి లోహ సిరామిక్ అని ప్రత్యర్థి పార్టీ వైపు నుండి అన్యాయం జరిగింది మరియు మూడవది, దంతాలకు R.C.T. యొక్క ప్రభావాల గురించి ఫిర్యాదుదారునికి తెలియజేయబడలేదు. అందువల్ల , మా దృష్టిలో , ఇది సంరక్షణ 'మరియు సేవల యొక్క వైఫల్యం మరియు ప్రత్యర్థి పార్టీ నుండి అన్యాయమైన చికిత్స ఆచరణ విధానం.

25. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం ఈ న్యాయస్థానం యొక్క అధికారాన్ని ఉపయోగించేటప్పుడు జాతీయ కమిషన్ ఆమోదించిన ఉత్తర్వు నుండి ఉత్పన్నమయ్యే రిట్ పిటిషన్ను పై తీర్పు ఇచ్చేటప్పుడు పరిధి మరియు పరివేక్షణ హద్దులు చాలా పరిమితంగా ఉంటుంది.

**26.** ***ఇబ్రత్ ఫైజాన్*** వర్సెస్ ***ఒమాక్స్ బిల్డ్ హోమ్ ప్రైవేట్ లిమిటెడ్ (2022 LiveLaw (SC) 481) కేసులో***, గౌరవనీయమైన అత్యున్నత న్యాయస్థానం , ***ఎస్టల్లా రబ్బర్*** వర్సెస్ ***దాస్ ఎస్టేట్ (పి) లిమిటెడ్*** **((2001) 8 SCC 97)** కేసులో తన తీర్పును ప్రస్తావిస్తూ , రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం ఉన్న అధికారాలను వినియోగించేటప్పుడు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం అధికారాలను వినియోగించడానికి హైకోర్టు ప్రమాణాలకు లోబడి వ్యవహరించాలని అభిప్రాయపడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 కింద రిట్ పిటిషన్ లో మధ్యంతర స్టే/ఉపశమనం కల్పించే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు కూడా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం పర్యవేక్షక అధికార పరిధిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

27. ***ఎస్టల్లా రబ్బర్*** కేసులో, గౌరవనీయమైన అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

"భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం హైకోర్టు అధికార పరిధిని , పరివేక్షణను పరిశీలించి, ఈ కోర్టు తీసుకునే అనేక నిర్ణయాల్లో , వివరించబడింది. ఈ అధికరణం క్రింద అధికారాన్ని ఉపయోగించడం అనేది దిగువ కోర్టులు మరియు ట్రిబ్యునళ్లను వారి అధికార పరిధిలో ఉంచడం మరియు వారు ఆశించిన లేదా అవసరమైన విధులను చట్టబద్ధమైన పద్ధతిలో చేసేలా చూడటం హైకోర్టు యొక్క విధి. సబార్డినేట్ కోర్టులు లేదా ట్రిబ్యునళ్ల పరిధిలో చేసిన అన్ని రకాల ఒప్పదలకు వీలు కానీ లేదా తప్పుడు నిర్ణయాలను సరిదిద్దే అపరిమితమైన అధికారం హైకోర్టుకు లేదు. ఈ అధికారాన్ని ఉపయోగించడం మరియు న్యాయస్థానాలు లేదా ట్రిబ్యునళ్ల ఆదేశాలలో జోక్యం చేసుకోవడం తీవ్రమైన విధి నిర్లక్ష్యానికి మరియు చట్టం లేదా న్యాయం యొక్క ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించిన కేసులకు మాత్రమే పరిమితం చేయబడుతుంది , ఇక్కడ హైకోర్టు జోక్యం చేసుకోకపోతే తీవ్రమైన అన్యాయం సరిదిద్దబడదు. ఈ ఆర్టికల్ కింద వ్యవహరించుటప్పుడు హైకోర్టు అప్పీలేట్ కోర్టుగా తన అధికారాన్ని ఉపయోగించలేదని లేదా రికార్డులో స్పష్టంగా కనిపించని లోపాన్ని సరిచేయడానికి సబార్డినేట్ కోర్టుకు బదులుగా తన సొంత తీర్పును ప్రత్యామ్నాయం చేయలేదని కూడా చట్ట ప్రకారం స్థిరపడింది. కోర్టు లేదా ట్రిబ్యునల్ వాస్తవాల ఫలితాలను హైకోర్టు కొట్టివేయవచ్చు లేదా

విస్మరించవచ్చు, సమర్థించడానికి ఎటువంటి ఆధారాలు లేనట్లయితే లేదా కనుగొనడం చాలా వక్రంగా ఉంటే, కోర్టు లేదా ట్రిబ్యునల్ వచ్చిన అటువంటి నిర్ధారణకు ఏ సహేతుకమైన వ్యక్తి రాలేదు."

28. *M/s. గార్మెంట్ క్రాఫ్ట్* వర్సెస్. *ప్రకాష్ చంద్ గోయల్* ((2022) 4 SCC 181), కేసులో గౌరవనీయమైన సుప్రీంకోర్టు ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చింది:

"15. పార్టీల తరపు న్యాయవాదిని విన్న తరువాత, వివాదాస్పద ఉత్తర్వు చట్టానికి విరుద్ధమని, అనేక కారణాల వల్ల కొనసాగించలేమని, కానీ ప్రధానంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం హైకోర్టు అమలు చేసే పరిమిత అధికార పరిధి నుండి విచలనం కోసం అని మేము స్పష్టంగా అభిప్రాయపడుతున్నాము. ఉన్నత న్యాయస్థానం పర్యవేక్షక అధికార పరిధిని అమలు చేస్తుంది , సవాలు కింద ఉన్న నిర్ణయం ఆధారంగా ఉన్న సాక్ష్యం లేదా వాస్తవాలను తిరిగి అంచనా వేయడానికి , పునఃపరిశీలించడానికి మొదటి అప్పీల్ కోర్టుగా పని చేయదు. పర్యవేక్షక అధికార పరిధి అనేది తుది నిర్ధారణ సమర్థించబడినప్పుడు లేదా మద్దతు ఇవ్వగలిగినప్పుడు వాస్తవం యొక్క ప్రతి లోపం లేదా చట్టపరమైన లోపాన్ని కూడా సరిచేయడం కాదు. కిందిస్థాయి కోర్టు లేదా ట్రిబ్యునల్‌కు సంబంధించి వాస్తవాలు మరియు పరిష్కారాలపై హైకోర్టు తన స్వంత నిర్ణయాన్ని భర్తీ చేయదు. విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని లేదా తీవ్రమైన దుర్వినియోగాన్ని , చట్టం లేదా న్యాయం యొక్క ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించడాన్ని సరిదిద్దడానికి ఉపయోగించే అధికార పరిధి ఆ దిద్దుబాటు అధికార స్వభావంలో ఉంటుంది.

ఆర్టికల్ 227 కింద ఉన్న అధికారాన్ని సమర్థించుకోవడానికి ఎటువంటి సాక్ష్యం లేనప్పుడు లేదా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్‌కు వచ్చిన అటువంటి నిర్ణయానికి ఏ సహేతుకమైన వ్యక్తి రాలేనంత మూర్ఖమైనదిగా ఉన్నప్పుడూ ఇటువంటి సముచితమైన సందర్భాలలో చాలా తక్కువగా వినియోగించబడుతుంది. న్యాయవిరుద్ధం జరగకుండా చూసేందుకు అటువంటి విచక్షణాపరమైన ఉపశమనాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలి."

29. పైన పేర్కొన్న తీర్పుల నుండి , భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం ఈ కోర్టు అధికారాన్ని వినియోగించే పరిధి మరియు పరివేక్షణ చాలా పరిమితంగా ఉందని స్పష్టమవుతుంది. ఈ కోర్టు , పర్యవేక్షక అధికార పరిధిని అమలు చేస్తున్నప్పుడు , సవాలు కింద ఉన్న నిర్ణయంపై ఆధారపడిన సాక్ష్యం లేదా వాస్తవాలను తిరిగి ప్రశంసించడానికి , తిరిగి అంచనా వేయడానికి మొదటి అప్పీల్ కోర్టుగా పని చేయదు. పర్యవేక్షక అధికార పరిధిలో వాస్తవం యొక్క ప్రతి లోపం యొక్క దిద్దుబాటు లేదా తుది అన్వేషణ సమర్థించబడినప్పుడు లేదా మద్దతు ఇవ్వగలిగినప్పుడు చట్టపరమైన

లోపాన్ని కూడా కలిగి ఉండదు. ఈ న్యాయస్థానం తన అధికారాన్ని విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం లేదా ఘోరమైన దురుపయోగము, చట్టం లేదా న్యాయ శాసనాల ప్రాథమిక సూత్రాల ఉల్లంఘనను సరిచేయడానికి మాత్రమే ఉపయోగించవచ్చు. ఆర్టికల్ 227 కింద ఉన్న అధికారాన్ని సమర్థించుకోవడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు లేనప్పుడు లేదా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్ వచ్చిన అటువంటి నిర్ణయానికి ఏ సహేతుకమైన వ్యక్తి రాలేనంత మూర్ఖంగా ఉన్నప్పుడూ ఇటువంటి సముచితమైన సందర్భాలలో చాలా తక్కువగా వినియోగించబడుతుంది. న్యాయానికి విఘాతం కలగకుండా ఉండాలంటే అటువంటి విచక్షణాపరమైన ఉపశమనాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలి.

30. వివాదాస్పద ఉత్తర్వులను పరిశీలిస్తే, జాతీయ కమిషన్ అందుబాటులో ఉన్న మొత్తం మెటీరియల్‌ని పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడిస్తుంది సరైన దృక్కోణంలో రికార్డ్ చేయబడింది మరియు రాష్ట్ర కమీషన్ ద్వారా కనుగొనబడిన మరియు పరిహారం మొత్తాన్ని సమర్థిస్తూ దాని కారణాలను నమోదు చేసింది.

31. కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, పైన పేర్కొన్న చర్చ, మరియు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం ఈ కోర్టుకు చాలా పరిమిత పరిధి ఉన్నందున, ఈ కోర్టు జోక్యానికి కారణంగా చట్ట విరుద్ధత లేదా అక్రమాలు జాతీయ కమిషన్ ఆమోదించిన వివాదాస్పద ఉత్తర్వులో లేవని ఈ కోర్టు అభిప్రాయపడింది.

32. కావున రిట్ పిటిషన్ విఫలమైనది, తదనుగుణంగా అది కొట్టివేయబడింది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్లో ఉన్న వివిధ విషయములు దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి కొట్టివేయబడినాయి.